'జ్యోతి' చిన్న కథల పోటీలో గెలుపొందిన కథ

# మోహనరాగం

రామవరపు జగన్మోహనరావు

## సురేఖ

సోమయాజులగారి ఏకైక పుత్రిక.

సోమయాజులు గారంటే ఆ టౌనుకి తల నెరిసిన మహా ఆలివర్ వెండెల్ హోమ్సని పుర ప్రజలు రిఫర్ చేస్తుంటారు. సోమయాజులుగారికి బేంక్‌లో బ్రేవ్(వో)మనే బేలన్సూ, కలకత్త రేటులో బోలెడు పలుకుబడీ వున్నాయి!

సోమయాజుల గారి సిరిగల తల్లి సురేఖ మెడిసిన్ సెకండియర్ చదువుతోంది చలం కథలన్నా సిడ్నీ పయిటర్ సినిమాలన్నా పడి చస్తుంది గెస్ హూ ఈజ్ కమింగ్ ఫర్ ది డిన్నర్ సినిమాని ఎన్ని సార్లు చూసిందో మనం గెస్ చెయ్యడం కష్టం కష్టం. చాలా కష్టం

సోమయాజులుగారు తన ఏకైకపుత్రిక అభిరుచులు గమనించక పోలేదు గానీ. అతని మనసు ఆసియా అంతా విశాలమైనది. అతని ప్రపంచం కలకత్తరేసు, అతని ఎర్ర రక్తకణాలు కరెన్సీనోట్లు

రవి సోమయాజులుగారి వేలు విడిచిన మేనల్లుడు. ఆయన దగ్గర అప్రెంటిస్‌గా పని చేస్తున్నాడు. ఈ సువిశాల ప్రపంచంలో అతనిక్కావల్సిందల్లా సురేఖ, షాంపేన్ (సోమపానమా?) సోఫియాలోరెన్ సినిమాలు.

సుధాకర్ బతికి చెడ్డ వెనక తరగతికి చెందిన వారసుడు. (యల్ యం యి ఫస్ట్‌క్లాసులో పాసయ్యేడు. ఇన్నాళ్ళూ చదువుకి పెట్టిన పెట్టుబడి లేదా మొక్కుబడి ఏ కిల్లీజడ్డీకైనా పెడతే ఈ పాటికి సుధాకర్ 'కంసర్న్సు' కి సోల్ ప్రొప్రైటర్ని అయ్యేవాణ్ని ఆదా అన్చెప్పి పాల్ గెట్టీలాగ గట్టిగా ఆలోచించే (యం బి బి యస్) (మెంబర్ ఆఫ్ బేకార్ బేచిలర్స్ సొసైటీ) విద్యార్థి ప్రస్తుతం విజయ్ ఆటోమొబైల్స్‌లో మెకానిక్‌గా పని చేస్తున్నాడు.

అవేళ

ఎప్పట్నించో ఎదురు చూస్తున్న సిడ్నీ పాయిటర్ నటిస్తున్న 'ఇన్ ది హీట్ ఆఫ్ నైట్' ని చూడ్డానికి బయలుదేరింది. సురేఖ దారిలో కారు ట్రబులిచ్చింది. అది లోనే హంసపాదు వేసినందుకు అందంగా విసుక్కుని 'విజయ్ ఆటోమొబైల్స్' కేసి దారి తీసింది.

"మేడం, వాట్ కేన్ ఐడు ఫర్ యూ?" చంకలో 'జ్యోతి' ని భద్రంగా ఇరికించు

కుని. కాకి పేంట్‌లో టక్కు చేసిన కాకి చొక్కా నమ్రతగా అడిగింది

మరేం లేదండి మైనర్ కారు ట్రబుల్ అర్జంటుగా లీలా మహల్‌కి వెళ్ళాలి నా కోసం స్నేహలత ఎదురు చూస్తూవుంటుంది. 'ఐ షుడ్ నాట్ మిస్ ఇన్ ది హీట్ ఆఫ్ నైట్'

'యు విల్ బి ఇన్ ద్ హీట్ ఆఫ్ నైట్ ఇన్ రైట్ టయం, ఒకే మేడం"

నవ్వుతూ అంది కాకి చొక్కా,

"థాంక్యూ. ఓ సారి 'జ్యోతి నిలా ఇస్తారా?"

"జ్యోతి' లో "ఉద్యోగపర్వం". కథ ఊపిరి బిగపట్టి చివరికంటా చదివేసి దీర్ఘ మైన నిటూర్పు విడిచింది. ఆ 'సుధాకర్' ఎవరో తెలియదుగానీ మంచి టెక్నిక్‌తో మనసుని ఆకట్టేలా గమ్మత్తుగా కథలు రాస్తాడు. సిడ్నీ పాయిటర్ తర్వాత తనకి నచ్చిన మరో మహానుభావుడు సుధాక రేనేమో!

పాయ్ పాయ్

ఊహా లోకంలోంచి విజయ్ ఆటో మొబైల్స్ ఆవరణలోకి పడ్డది సురేఖ.

"హలో ఎక్స్క్యూజ్‌మీ దీన్లో సుధా ర్ ఉద్యోగం పర్వం చదివేరా ఎలా వుంది"

'చదువేమిటి మేడం! రాసింది నేనే పాయిటర్ లాగే ఉచ్ఛ్వాస్తూ బదులి చ్చేడు. మెకానిక్ రచయిత

'సీయూ ఎగైన్" అని కారెక్కింది సురేఖ

అవే మెరుపు కళ్ళు, అవే మొలక నవ్వులు, అవే పెదాల వొంకర్లు, అదే హస్కీవాయిస్ ఆ క్షణానికి మాత్రం 'సుధాకర్‌ని సిడ్నీ పాయిటర్‌నీ ఒకే లాగ పలకాలిస్మీ' అనుకుంది సురేఖ.

* * *

రవి ఒళ్ళు మండిపోతోంది.

అవును మరి. తన దనుకున్న సురేఖ తనదికావల్సిన సురేఖ పక్క సుధాకర్ సినిమాల్లోనూ, కార్లలోనూ, ఎగ్జిబిషన్ లోను — వాట్ —నాట్ — ఎక్కడ కనబడితే అక్కడ వాళ్ళిద్దరూ కనిపించడం షీర్ డిస్‌గ్రెస్ అనిపించింది ఒళ్ళు కుత కుతమని కసితో ఉడికిపోతూంది

అందుకని చెప్పి సోమయాజులుగారి చెవిలో జోరీగలా దూరి ఘీంకారం చేసేడు.

సుధాకర్ వుంటున్న హౌరా బ్రిడ్జి కుళ్ళు కాలవ వీధిలోకి పనిగట్టుకుని వెళ్ళి వాళ్ళ వాళ్ళతో ఏవో చాడీలు వర్ణించి పురె క్కించేడు ఆఖరి బాణంగా విజయ్ ఆటో మొబైల్స్ 'ప్రొప్రైటర్తో' సార్ ఇటు వంటి మెకానిక్స్‌వల్ల మీ 'గుడ్ విల్' దెబ్బ తింటుంది.

సుధాకర్ ఉట్టిరోగ్, డర్టీఫెలో! అని ఏవేవో చాడీలు పూసగుచ్చి చెప్పేను. అంతా విని అన్నాడు ఉన్నదయువతికము దాస్సంచుకున్న హర్యానా ఆర్య మహా శయుడు విజయచంద్ర అగర్వాలా.

తల్లి తండ్రుల్ని, మెకానిక్స్ యూని యన్ని, విజయ్ ఆటోమొబైల్స్‌నీ తతిమా

సంఘాన్ని వెలివేసి సురేఖా సుధాకర్లిదరూ హాయిగా రిజిష్టర్ మారేజ్ చేసుకుని ఛలో బెంగుళూర్ అన్నారు.

అక్కడ ఏదో మోటారు. కంపెనిలో సీనియర్ మెకానిక్‌గా చేరిన సుధాకర్ కొన్నేళ్ళకి టెక్నికల్ అడ్వైజర్‌గా స్థిర పడ్డాడు నర్స్ ట్రైనింగ్ పూర్తి చేసిన సురేఖ ఇప్పుడు 'సురేఖా నర్సింగ్ హోం' నడుపుతోంది. ఇప్పుడు సుధాకర్ చెడి బతికిన కుటుంబానికి వారసుడు.

ఇప్పటి సుధాకర్రావు గారికి బంగారం లాంటి బంగళా—బేంక్‌లో బే ఆఫ్ బెంగాల్ అంత బేలన్సూ ఎన్ని రకాలో స్టాకులూ —షేర్లు — 'జినెటిక్స్' లో రిసెర్చి చేసిన ఫారిన్ రిటర్నెడ్ పుత్ర రత్నం వర ప్రసాదరావు — వున్నాయి వున్నారు.

రవి సురేఖా విరహంలో తలమునక లైనా చివరికి తేలి ఓ కామాక్షిని లక్ష ణంగా పెళ్లి చేసుకుని సురేఖ జ్ఞాపకాలికి ఫుల్‌స్టాప్ పెట్టాడు.

సోమయాజులుగారు తన యావదాస్తినీ అనాధ బాలికాశ్రమానికి పంచి పెట్టి కన్ను మూశారు.

ప్రస్తుతం రవిబాబు ఏదో ప్రైవేట్ కంపెనీలో, గుమస్తాగా జీవితాన్ని ఈడు స్తున్నాడు. పెద్ద కూతురు ప్రసూన కాలే జీలో బియెస్సీ చదువుతోంది.

ఇన్ని ఒడుదుడుకుల్లో కూడా శ్యామల కాలేజి చదువగలగ డానిక్కారణం.

* సీనియర్ లెక్చరర్ ప్రసాదరావుగారి చలవ.

ప్రసాదరావుగారు అన్నదేశాల అం దాల్ని చూసేరుగానీ వాటికి నిర్వచన రీయ డానికి వెనకా ముందు ఆలోచించలేదు, కానీ, ప్రసూన అందాల్ని నిర్వచించలేక పోయినందుకు తనపట్టా—ఫెలోషిప్పులు బూడిదలో పోసిన పన్నీరనుకున్నారు. ఫ్రీగా ప్రైవేట్లు చెప్పేవారు. పుష్ ఇచ్చే వారు. ప్రసూన యూనివర్సిటీ ఫస్ట్‌గా వచ్చింది

*  *

ఆ సువార్త చెప్తూనే ప్రసూన వాంతి చేసుకుంది. మంచమెక్కింది. అదెలాంటి జ్వరం అర్థంచేసుకోడానికి కామాక్షమ్మకి క్షణంకూడా పట్టలేదు. ప్రసూన జరిగిదంతా పూసగుచ్చినట్లు చెప్పింది.

అప్పుడే అమ్మలక్కలు చెవులు కొరు క్కోండం, బుగ్గలు నొక్కు కోడంలు ప్రారంభమయ్యేయి.

రవిబాబు జీవితంలో మరో షాక్. గుండెలమీద ప్రెషర్ కుక్కర్. చల్లార్చ టం చాలా కష్టం.

రేపోనేడో ప్రొఫేసరయే ప్రసాద రావుకీ గుమస్తా కూతురు ప్రసూనకీ—

టీస్ ఏ క్రైౖ బిట్వీన్ దెమ్ అనుకున్నాడు. అయినా ఆ సైన్సు లెక్చరర్ గారికి ఆ మాత్రం బుద్ధుండొద్దూ [illegible] వయసులోవున్న ఆడవాళ్ళకు ప్రైవేట్లు చెప్పడం అని కాబోలు! షేబీ. ముక్కుతాడు కట్టి మరీ ప్రసూనకి మూడు ముళ్ళు ప్రసాదరావు చేత వెయ్యించాలిగాక వెయించాలి అనుకున్నాడు. గుమస్తా రవిబాబు తాడోపేడో తేల్చుకుందాం వస్నెప్పి కూతుర్ని అడ్రసడిగి, లెక్చరర్ ప్రసాదరావింటికి బయల్దేరేడు రవిబాబు గబగబా

*   *   *   *

చేరుకోవల్సిన స్థలం దగ్గరపడింది. కొత్తగాకట్టిన 70యంయంఢియేటర్లాగుంది భవనం. తోటమాలిని తప్పించుకుని పోర్టికోలో [illegible] ముక్కల్ని చూస్తూ కాలింగ్ బెల్ నొక్కేడు.

టామి 'భౌ భౌ' అంది.

"క్వయట్ టామి క్యయట్!" అంటూ ద్వారం దగ్గర తాంబూలాలు నవ్వుల్తూ అపర పార్వతి పరమేశ్వర్లులా ప్రత్యక్షమయ్యేరు సురేఖమ్మగారూ—సుధాకరం గారు!

అవక్కయి మ్రాన్పడి పోయేడు రవిబాబు.

*   *   *

